పత్రికాప్రకటన                                                    కాకినాడ, నవంబర్ 14, 2018.

**బాలలు క్రమ శిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.**

**పెద్దల పరిజ్ఞానం బాలలకు మార్గదర్శకం కావాలి.**

– జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

బాలలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి లక్ష్యసాధనలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. బుధవారంనాడు కాకినాడ అంబేద్కర్ భవన్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాలల దినోత్సవంలో కలక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వాటిని సాధించడానికి సాధన జరగాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు వ్యాయాయము, క్రీడలు కూడా అవసరమని అన్నారు. సమాజంలో మారుతున్న సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరమైనమట్టుకే వినియోగించాలని, ఇంటర్నెట్ స్క్రీన్‌లకు అంకితమై కాలాన్ని దుర్వినియోగపరుచుకోవద్దని కలక్టరు సూచించారు. విద్యార్థులుగా దేశ చరిత్ర, భౌగోళిక పరిస్థితులు వంటి అంశాలపై పరిజ్ఞానం పెంచుకోవాలని అన్నారు. విద్య పట్ల ఆసక్తిని కలిగి, తద్వారా అనేక విషయాలు తెలుసుకోవాలని కూడా కలక్టర్ సూచించారు. విద్యార్థి దశలోనే కుటుంబ వ్యవస్థలోని సంబంధాలు మెరుగుపరుచుకోవాలని పెద్దలు తల్లిదండ్రులు పట్ల గౌరవం కలిగివుండాలని అన్నారు.పెద్దల పరిజ్ఞానం బాలలకు మార్గదర్శకం కావాలని గతంలో తల్లిదండ్రులు పిల్లలకు అనేక అంశాలపై అవగాహన కల్పించి వారిలో నైపుణ్యతను పెంపొందించే వారని కలక్టరు తెలియజేస్తూ తన తాతయ్య 14 భాషల్లో పరిజ్ఞానం కలిగి పండితునిగా అనేక విషయాలు చిన్నతనంలో తనకు నేర్పేవారని, అటువంటి వ్య క్తులు ప్రస్తుతం మనకు లేరని అన్నారు. పెద్దల అనుభవాల ద్వారా చెప్పేవిషయాలను పరిగణలోనికి తీసుకొని భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. విమర్శలకు విజయం ద్వారానే సమాధానాలు ఇవ్వాలనే నినాదాన్ని ఇచ్చిన ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండుల్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు .

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎ.పి.బాలల హక్కుల పరిరక్షణ కమిటీ మెంబర్ వి.గాంధీబాబు మాట్లాడుతూ పిల్లల హక్కులను వారికి తెలియజేయాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి భవిష్యత్ తీర్చిదిద్దాలని వారి హక్కులు అర్థం చేసుకొనేలా చైతన్యపర్చాలన్నారు. 12-18 సంవత్సరాలలోపు పిల్లలు వారిఎదుగుదాలలో మార్పులను చేసుకొనేలా కిషోర వికాసం ద్వారా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల హక్కులు గురించి వారికి తెలియజేయాలని వారిని కించపర్చేలా మాట్లాడకూడదని ఆయన తెలిపారు. ప్రభుత్వపరంగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందని మగ, ఆడ పిల్లలు గ్రామాల్లో బాలల హక్కులు, క్రమ శిక్షణతో మెలగడం తదితర విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆడ పిల్లల పై వేధింపులు, బాల్య వివాహాలు గురించి తోటి విద్యార్థులకు తెలిసినప్పుడు వారు పై అధికారులకు ఫిర్యాదు పెట్టెలలో వారి సమస్య రాసి వేయాలన్నారు. పిల్లల సమస్యలు తెలియజేస్తే వాటిని తెలుసుకొని భావి తరాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దవచ్చని ఆయన తెలిపారు. బాలికా కిషోర్ కార్యక్రమంను నిర్వహిస్తున్నందుకు ఎస్ఎస్ఏపిఓకు మొమెంటోను కమిటీ మెంబరు గాంధీబాబు అందజేసారు.

జాయింట్ కలక్టరు-2 సిహెచ్.సత్తిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పిల్లలు, వారి హక్కులు బాధ్యతలు తెలుసుకొని వాటి ప్రకారం నడుచుకోవాలన్నారు . క్రమశిక్షణ అలవర్చుకొని చదవాలని అప్పుడే వారి కలలు సాకారమౌతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాపరంగా అందజేస్తున్న అన్ని పథకాలను వినియోగించుకొని విద్య.లో రాణించాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ ఇంటర్‌నెట్‌కు బానిసలు కాకుండా కంట్రోల్ ఉండాలన్నారు. నేటి బాలలే బాధ్యతగల పౌరులుగా మెలగాలని, మంచి భవిష్యత్‌ను అందిపుచ్చుకోవాలని జేసి-2 తెలిపారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి.సుఖజీవన్‌బాబు మాట్లాడుతూ బాలల హక్కుల పై వారం రోజులపాటు అవగాహన కల్పించి చైతన్యపర్చడం జరుగుతుందన్నారు. పిల్లలను సంరక్షించి వారిని కాపాడాలని, బాలకార్మికులు, బాల్యవివాహాలు, బాలల అక్రమ రావాణా లేకుండా, బిక్షాటన నిరోధానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. జీవింతే హక్కు, రక్షించే హక్కు, అభివృద్ధి పొందే హక్కు, పాల్గొనే హక్కులను పిల్లలకు తెలియజేయాలన్నారు. తొలుత బెలూన్లు ఎగురవేసి పావురాలను గాల్లో ఎగురవేసారు. తదుపరి కలక్టరు తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి, డిఇఓ ఎస్.అబ్రహం, ఎస్ఎస్ఏ పిఓ యం.శేషగిరి, సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, బిసి వెల్ఫేర్ డిడి సిహెచ్.చిన్నబాబు, వై.పద్మావతి మెంబర్ జేజేబి, అరుణ్ ప్రకాశ్ ప్రోగ్రాం మేనేజర్ వరల్డ్ విజన్, ఐసిడిఎస్ అసిస్టెంట్ ప్రోజెక్ట్ మేనేజర్ పి.మనెమ్మ, సిడిపిఓ పి.సావిత్రి, ఛైల్డ్ రైట్స్ ఆఫీసర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )